మనం

అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

సోమవారం - 30 - సెప్టెంబర్ - 2024 : పేజీలు 8

# పిడుగు పాటు మృతుల కుటుంబాలను ఆదుకుంటాం

– జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్



**గోరంట్ల ఫిబ్రవరి 29 మనంన్యూస్ :** గోరంట్ల మండలం గంగంపల్లి పంచాయతీ దిగువ గంగంపల్లి తండాలోఆదివారం ఉదయం పిడుగు పాటుకు ఒకే కుటుంబం లోభార్యభర్త ఇద్దరు మృతి చెందారు. కుమారుని పరిస్థితి విశమంగా ఉంది. రెండు పశువులు మృత్యు వాత పడ్డాయి.ఈ విషయం తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి పుట్టపర్తి ఆర్డిఓ భాగ్యరేఖ, గోరంట్ల తాసిల్దార్ మారుతి,గోరంట్ల సీఐ శేఖర్,. పశుసంవర్ధక శాఖ అధికారులను అప్రమత్తం చేసి క్షేత్రస్థాయిలో జరిగిన వాస్తవాలపై నివేదికను అందజేయాలని ఆదేశించారు. అలాగే సంఘటన లో గాయపడిన వ్యక్తిని వైద్య చికిత్స నిమిత్తం

మిగతా 2లో

### ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో

# వైద్యుల పాత్ర కీలకం

ఐఎంఏ కార్యవర్గ సమావేశంలో మంత్రి సత్యకుమార్




ధర్మవరం సెప్టెంబర్ 29 మనం న్యూస్ : ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో వైద్యుల పాత్ర ఎంతో కీలకమైందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ధర్మవరంలో జరిగిన 22వ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సమావేశానికి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా మార్చేందుకు ప్రతి వైద్యుడు కృషి చేయాలన్నారు. వైద్య సిబ్బంది సహకారంతోనే ఇది సాధ్యమవుతుందన్నారు. ప్రతి వైద్యుడు వైద్య సేవలు అందించడం తమ వృత్తిగా కాకుండా ఒక సామాజిక బాధ్యతగా భావించాలని కోరారు.రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రులను ఆధునీకరించి మెరుగైన సౌకర్యాలు కల్పించేలా తాము కృషి చేస్తామన్నారు. తమ ఎన్.డి.ఏ ప్రభుత్వం

మిగతా 2లో

# ధర్మవరం కూటమిలో ఎలాంటి విభేధాలు లేవు



ధర్మవరం ఎన్.డి.ఏ కూటమిలో ఎలాంటి విబేదాలు లేవని నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి పరిటాల శ్రీరామ్ స్పష్టం చేశారు. ఆదివారం ఆయన పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జనసేన నేత చిలకం మధుసూదన్ రెడ్డి, బీజేపీ నేత సందిరెడ్డి శ్రీనివాస్ తో కలసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూధర్మవరం నియోజకవర్గం ఎన్డీఏ కూటమి పార్టీల మధ్య ఎలాంటి విబేధాలు లేవన్నారు.గత రెండు మూడు రోజులుగా జరుగుతున్న అంశాలపై ఆయన వివరణ ఇచ్చారు. ముఖ్యంగా కమిషనర్ మల్లికార్జున నియామకం అంశంపై తమకు అభ్యంతరాలు ఉన్నాయన్నారు.

- ✦ స్పష్టం చేసిన ధర్మవరం టీడీపీ ఇన్‌ఛార్జి పరిటాలశ్రీరామ్
- ✦ గతంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున నుంచి చాలా ఇబ్బందులు పడ్డాం
- ✦ అన్ని అంశాలను పరిశీలిస్తామని మంత్రి సత్యకుమార్ హామీ ఇచ్చారు.. జనసేన నేత మధుసూదన్ రెడ్డి
- ✦ మా మధ్య విబేదాలు వస్తే సంతోషించేవారున్నారు బీజేపీ నేత సందిరెడ్డి శ్రీనివాస్

**ధర్మవరం. సెప్టెంబర్ 29 మనంన్యూస్ :** గత వైసిపి పాలనలో ఆయన కమిషనర్ గా పని చేసిన సమయంలో ఆయన వైసీపీకి కనుకూలంగా వ్యవహరించి టిడిపి నేతలను ఇబ్బంది పెట్టారన్నారు.ఇదే అంశాన్ని మంత్రి సత్య కుమార్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. అయితే ఈ విషయాలు ఏవీ సత్యకుమార్ కు తెలయవని చెప్పినట్టు వివరించారు. మంత్రి సత్యకుమార్ అన్ని అంశాలు పరిశీలించి కచ్చితంగా తగిన నిర్ణయం తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.ఎన్నికలకు మునుపు తాము ఎలా కలసి ఉన్నామో... ఇప్పుడు కూడా అలానే కలిసి ఉన్నామన్నారు. ధర్మవరాన్ని అభివృద్ధి చేయడమే తమ ముందున్న లక్ష్మని పరిటాల శ్రీరామ్ అన్నారు. ధర్మవరానికి రాష్ట్ర మంత్రి, ఎమ్మెల్యే సత్యకుమార్ ప్లస్ అవుతారని తాము నమ్ముతున్నామన్నారు. మొదటి ఆరు నెలలు చిన్న చిన్న సంఘటలు ఉంటాయని, అధికారులు, నాయకులు అంతా సెట్ కావడానికి సమయం పడుతుందన్నారు. ఇప్పుడిప్పుడే అన్నీ సెట్ అవుతున్నాయని, ఇక తమ ఫోకస్ అంతా అభివృద్ధి మీద ఉంటుందన్నారు. వైసిపి పాలనలో ధర్మవరంలో జరిగిన భూకబ్జాలు, అవినీతి అక్రమాల గురించి సత్యకుమార్ కు వివరించామన్నారు. వాటిన్నింటిపై కూడా చర్యలు ఉంటాయన్నారు. నియోజకవర్గంలో చాలా మందికి జీవనోపాధి కల్పించాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా స్వయం ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. మరోవైపు ధర్మవరం సబ్ జైల్ వద్ద సంఘటన.. అనుకోకుండా జరిగిందన్నారు. ఊరు నుంచి బహిష్కరించాలన్న వ్యాఖ్యలపై అది వారు కోరుకుంటే ఏమీ చేయలేమన్నారు.

**త్వరలోనే ఫుల్ స్టాప్ పడుతుంది..జనసేన నేత మధుసూదన్ రెడ్డి :** ధర్మవరం కమిషనర్ నియామకం ఉద్దేశ్యపూర్వకంగా జరిగింది కాదని,దీనిని అడ్డం పెట్టుకుని మా మధ్య విబేధాలు ఉన్నట్టు చిత్రీకరిస్తున్నారని

మిగతా 2లో

# ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాల సమస్యలను పరిష్కరిస్తాం

ప్రైవేటు పాఠశాల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్




**కదిరి సెప్టెంబర్ 29 మనంన్యూస్:** ప్రైవేటు పాఠశాలయాజమాన్యాల సమస్యలను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. ప్రైవేట్ యాజమాన్యాల సమ్మేళన సభకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొని ఆయన పై విధంగా పేర్కొన్నారు.శ్రీ సత్యసాయి జిల్లాకు నూతనంగా కమిటీని ఏర్పాటు చేసిన సందర్భంగా కదిరి డివిజన్ ప్రైవేట్ పాఠశాలలసంఘం కేడీపిఎస్ ఏవారి ఆధ్వర్యంలో శ్రీసత్యసాయి జిల్లా ఆత్మీయ సమావేశంనిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట వేంకట ప్రసాద్,ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ పాఠశాలల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పలవల వేంకటపవన్‌కుమార్ ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో

మిగతా 2లో

# ఆరోగ్యమే మహాభాగ్యం

పేదలకు ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్యం ✦ మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

**నల్లమాడ సెప్టెంబర్ 29 మనం న్యూస్ :** ప్రతి మనిషికి ఆరోగ్యమే మహాభాగ్యమని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. నల్లమాడ మండలం రెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాలలో మార్క్ గుండెఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత గుండె వైద్య శిబిరానికి మాజీ మంత్రి పల్లె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం ఎన్టీఆర్ వైద్య సేవలు కింద పేదలకు ఆరోగ్యశ్రీ ద్వారా 20లక్షలరూపాయలతో కార్పొరేట్ ఆసుపత్రిలో ఉచిత వైద్యం పొందే సౌకర్యం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ వీటిని సద్వినియం చేసుకోవాలని ఆయన కోరారు ముఖ్యంగా మనిషి కష్టపడే తత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు .మారుతున్న కాలానికి అనుగుణంగా మనిషి తమ ఆహారపు అలవాట్లు మార్చుకోవాలని తెలిపారు. గుండె జబ్బులు

మిగతా 2లో



# ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ నిర్మాణంలో వైద్యుల పాత్ర కీలకం

కూడా వైద్యసేవలను మెరుగు చేయడానికి వైద్యుల సమస్యలను పరిష్కరించేందుకు ఎళ్లవేళలా అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ సమావేశం ద్వారా రాష్ట్రంలో ఆరోగ్య సేవల అభివృద్ధి కోసం వైద్యులు, ప్రభుత్వానికి మధ్య ఉన్న సంబంధాలు మరింత బలపడగలవన్నారు.ఈ సందర్భంగా వైద్యులు పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకురాగా వాటిని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ ఎం. జయచంద్ర నాయుడు, ఐ.ఎం.ఏ.రాష్ట్ర అధ్యక్షుడు, డాక్టర్ ఫణిధర్,ప్రధాన కార్యదర్శి డాక్టర్ నంద కిషోర్, మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, ఐఎంఏ ధర్మవరం శాఖ అధ్యక్షులు డాక్టర్ సి. జయకుమార్, కార్యదర్శి డాక్టర్ వాసుదేవ రెడ్డి, సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహాభాగ్యం

రాకుండా ముందస్తుగా చికిత్సలు నిర్వహించుకోవాలని తెలిపారు ఆరోగ్యంగా ఉండాలంటే ధూమపానం ,మద్యం మాంసం అలవాట్లకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని , మంచి ఆకుకూరలు ,కూరగాయలు పప్పు ధాన్యాలు ఆహారంగా ప్రతిఒక్కరూ వాడాలని సూచించారు. ప్రభుత్వం కల్పించే వైద్య సౌకర్యాలను పేదలు ఉపయోగించుకోవాలని కోరారు ప్రమాదవశాత్తు ఎవరైనా పేదలు మృతిచెందితే అలాంటి వారికి ప్రభుత్వం పది లక్షల రూపాయలు వరకు ఇచ్చే సౌకర్యం కూడా త్వరలో తీసుకొస్తుందని తెలిపారు ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధిని చేపడుతోందని వివరించారు. .వైద్య శిబిరానికి విచ్చేసిన వారం దరిని మాజీ మంత్రి అప్యాయంగా పలకరించారు. అక్కడ పాల్గొన్న వైద్యులను అభినందించారు. ఎర్ర వంకపల్లిలో ఓబులప్ప కోడలు భార్గవి శ్రీమంత కార్యక్రమానికి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు భార్గవిని ఆశీర్వదించి చీర జాకెట్టు కిట్ ను మాజీ మంత్రి అందజేశారు. నల్లమాడ లో టీడీపీ కార్యకర్త కుటుంబాన్ని మాజీ మంత్రి డాక్టర్పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించారు. లివర్ సమస్యతో బాధపడుతున్న టిడిపి కార్యకర్త వెంకటలక్ష్మి నీ పరామర్శించి రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ధైర్యంగా ఉండి,త్వరగా కోలుకొని ఆరోగ్యంతో ఉండాలని మాజీ మంత్రి సూచించారు.ఈ కార్యక్రమంలో మార్క్స్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ నాగరాజు ఉపాధ్యాయులు జేమ్స్ ,టీడీపీ మండల కన్వీనర్ మైలే శంకర్ ,రెడ్డిపల్లి ప్రైవేట్ వైద్యుడు డాక్టర్ నాయుడు ,ప్రేమానంద రెడ్డి , స్థానిక టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ధర్మవరం కూటమిలో ఎలాంటి విభేధాలు లేవు

జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి అన్నారు. సాధారణ బదిలీల్లో భాగంగా కమిషనర్ నియామకం జరిగింద న్నారు.కమిషనర్ మల్లికార్జున ధర్మవరం బదిలీ మంత్రి సత్యకుమార్ తెలిసి జరిగింది.కాదన్నారు.కమిషనర్ మల్లికార్జున నియామకం పట్ల తమకున్న అభ్యంతరాల్ని సత్యకుమార్ దృష్టికి తాము తీసుకెళ్లామన్నారు. కమిషనర్ గతంలో కూటమి నేతలు, కార్యకర్తలను ఇబ్బంది పెట్టారన్నారు. అన్యాయానికి గురైన కూటమి కార్యకర్తలకు, నాయకులకు మల్లికార్జున రావడం ఇష్టం లేదన్నారు. దీనిపై మంత్రి సత్యకుమార్ స్పష్టమైన హామీ ఇచ్చారన్నారు. కనుక కమిషనర్ మల్లికార్జునను దూరం పెడతారని తాము ఆశిస్తున్నట్లుచెప్పారు. త్వరలోనే ఈ వివాదానికి ఫుల్ స్టాప్ పడుతుందన్నారు. కాగా శనివారం జరిగిన సంఘటన అనుకోకుండా జరిగిందేన్నారు.

**కూటమిలో విబేదాలు వస్తే సంతోషించే వారున్నారు.. బీజేపీ నేత సందిరెడ్డి శ్రీనివాసులు :** కూటమి పార్టీల మధ్య విబేధాలు, అపోహలు వస్తే.. చూసి సంతోషించే వారు చాలా మంది ఉన్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సందిరెడ్డి శ్రీనివాసులు అన్నారు. అయితే వారికి అలాంటి అవకాశం ఇవ్వమన్నారు. కమిషనర్ మల్లికార్జునపై కూటమి నేతలు, కార్యకర్తల్లో సదభిప్రాయం లేదన్న విషయం మంత్రి సత్యకుమార్ కు తెలియదన్నారు. అది తెలిసి ఉంటే కమిషనర్ నియామకమే జరిగివుండేది కాదన్నారు. ధర్మవరం అభివృద్ధికి పాటుపడే మంచి యువకుడు అధికారిగా రావాలని తాము కోరుకుంటున్నామన్నారు.కావున మంత్రి సత్యకుమార్ కచ్చితంగా కమిషనర్ మల్లికార్జున విషయం పునరాలోచించి తగిన నిర్ణయం తీసుకుంటారన్నారు. ప్రస్తుతం ధర్మవరంలో మంత్రి సత్యకుమార్ తో పాటు తామంతా సమన్వయంతో ఉన్నామని సందిరెడ్డి స్పష్టం చేశారు.

# పిడుగు పాటు మృతుల కుటుంబాలను ఆదుకుంటాం

తీసుకెళ్లవల సిందిగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ నేపథ్యంలో పిడుగుపాటు కు దశరథ్ నాయక్ (48) దేవి బాయి (45) గుర్తై మరణించడం జరిగింది. వీరి కుమారుడు జగదీష్ నాయక్ (27) గాయాల పాలవడంతో వారిని మెరుగైన వైద్య చికిత్స కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి అధికారులుతరలించారు.జిల్లాకలెక్టర్కు అధికా రులు సమర్పించిన నివేదిక తదనంతరం జిల్లా కలెక్టర్ ప్రభుత్వపరంగా కుటుంబాలను ఆదుకు టా మని మృతులకు ఒక్కొక్కరికి రూ.4 లక్షలు చొప్పున ఎక్స్‌గ్రేషియా కొరకు ప్రభుత్వానికి సిఫారసు చేయడంజరుగుతుందనిగాయపడిన వ్యక్తికి రూ. 50,000లు ప్రభుత్వం ద్వారా ఆర్థిక సాయం అం దించనున్నట్లు తెలిపారు. అలాగే ఇదే సంఘటనలో మృత్యువాతకుగురి అయిన 2 ఆవులకు...ఒక్కొక్క ఆవుకు రూ.37,500 చొప్పున అందజేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. బాధిత కుటుంబాలకుకలెక్టర్తనసంతాపాన్ని తెలియ జేశా రు. ప్రభుత్వపరంగా అవకాశాలు ఉన్న మేరకు కు టుంబాలనుఆదుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు.

# ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాల సమస్యలను పరిష్కరిస్తాం




ప్రైవేట్ పాఠశాలలఎదుర్కొంటున్నసమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామన్నారు. తమ దృష్టికి వచ్చిన సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతన కమిటీ గౌరవ అధ్యక్షులు సింగారెడ్డి, అధ్యక్షులు పలవల అనిల్ కుమార్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణ మూర్తి, కోశాధికారి జయ చంద్ర నాయుడు, డీసీఈబీ మెంబర్ వేణు గోపాల్, ఉమ్మడి జిల్లా సి ఆర్ ఓ,రవి చంద్ర రెడ్డి, ఏపిపిఎస్ఎ ఉపా అధ్యక్షులు రాఘవేంద్ర, కోశాధికారి రామ చంద్ర. నూతన కమిటీకి ఘనంగా సన్మానించారు. కదిరి డివిజన్నూతనకమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు గౌరవ అధ్యక్షులు శంకర్, కిరణ్ కుమార్, అధ్యక్షులు. సురేష్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ బాషా, ప్రధాన కార్యదర్శి అమర్నాథ్,కోశాధికారి కుమార్, వైస్ ప్రెసిడెంట్ శివ శం కర్ రెడ్డి, జాయింట్సెక్రటరీలు ఆది శేషు, నాగిరెడ్డి, మల్లికార్జున, గౌరవ సలహాదారులుమస్తాన్,సాదిక్‌బాషా,ప్రైవేటుఉపాధ్యాయులు పాల్గొన్నారు. విజయవాడ వరద బాధితులకు సహాయ సహకారం కోసం ప్రైవేటు పాఠశాల యాజమాన్యంఆర్థిక సహాయం అందించారు. వారికి అభినందనలు తెలిపారు.

# ఇసుక పేరుకే ఫ్రీ... డబ్బులేమో సమర్పించుకోవాల్సిందే...!



- రవాణాచార్జీలు, నిర్వహణ ఫీజులు, పన్నుల మోత తడిసి మోపెడు
- భవన నిర్మాణదారులకు ఇసుక ఇక్కట్లు తప్పవ్
- ఇదే ఇసుక ఉచిత విధానంలోని ప్రత్యేకత
- మండల, డివిజన్ పరిధిల్లో ఇసుక రిచ్‌లు ఏర్పాటు చెయ్యాలి
- ప్రభుత్వానికి అధికారులకు భవన నిర్మాణదారుల విన్నపం



**గోరంట్ల సెప్టెంబర్ 29 మనం న్యూస్ :** ఇసుక ఉచితం ..ఇసుక ఉచితం.. అంటూ పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. కానీ..! ఎక్కడ ఉచి తంగా ఇస్తున్నారు...? ఎవరికి ఇస్తున్నారు..? ఎప్పుడు ఇస్తున్నారు...?ఎవరైనా చెప్పగలరా...? ఈ విషయాన్ని ఎవరిని అడిగినా చెప్పలేరు....! ఎందుకంటే ఎక్కడ ఉచితంగా ఇసుక ఇవ్వడం లేదని మండల ప్రజలు, భవన నిర్మాణదారులు వాపోతున్నారు. తాము అధికారంలోకి వస్తే ప్రజలందరికీ ఉచితంగా ఇసుక ఇస్తామని కూటమి నాయకులు ప్రగల్భాలు పలికారు. అయితే ఉచిత ఇసుక అనేది అబద్ధమని తేలిపోయింది. స్థానిక ప్రాంతాలలో ఉన్న ఇసుక ను నిబంధనలతో కట్టుదిట్టం చేసి, ఉచిత ఇసుక అంటూనే ఎక్కడో జిల్లాలోని సిసి రేవు,పిసి రేవు రిచ్‌ల నుండి గోరంట్ల మండలానికి వచ్చే సరికి డ్రైవర్ బత్తా తో కలిసి 21వేల రూపాయలు పడుతుందని, గత ప్రభుత్వంలోఒకవేళడబ్బులిచ్చినా... సులభతరంగా ఇసుక లభ్య మయ్యేది. ప్రస్తుత ప్రభుత్వం లో ప్రజలు మరీ ఉచిత ఇసుకను కొనుగోలు చెయ్యాల్సిన అగత్యం దాపురించిందని స్థానిక మండల ఇళ్ల నిర్మాణదారులు వాపోతున్నారు. జిల్లా స్థాయిలో ఇసుక రిచ్ లు ఎక్కడో ఒకటి రెండు చోట్ల పెట్టి విని యోగదారులతో తీసుకో మంటే ఎలా... అని, ఇసుక కన్నా... రవాణా ఛార్జీలు తడిసి మోపుడు అవుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. జిల్లా లోని సిసి రేవు దగ్గర ఇసుక టన్ను ఇసుక ధర 292 కాగా 20 టన్నులు టిప్పర్ ధర 5840రూపాయలు, అదేవిధంగా టన్ను ఇసుక లోడింగ్ 85 రూపాయలు చొప్పున 20 టన్నుల లోడింగ్ కు 1760రూపాయలు, టిప్పర్ ట్రాన్స్పోర్ట్ సిసి రేవు నుండి గోరంట్ల కు 83.92కిలోమీటర్లు కు 19609-52రూపాయలు, జి ఎస్టీ 980రూపాయలు మొత్తం 20,590 రూపా యలు డ్రైవర్ బత్తా 500లు కలిపితే 21,100 రూపాయలు పెట్టి తీరాల్సిందే... ఉచితంగా ఇసుక దొరుకుతుందని నిర్మాణదారులు ప్రభుత్వ నిర్ణయాలకు విస్తుపోతున్నారు. ఉచితంగా ఇసుక ఇస్తామని ఊరించి టన్నులు లెక్కన కిలోమీటర్లకు డబ్బులు కట్టాలనడంతో మోసపోయామని, టీవీ లలో,పేపర్లలోఇసుకఉచిత మంటూ ప్రకటించా రని, తీరా చూస్తే కొండను తవ్వి ఎలుకను పట్టినంత పనయ్యిందని ప్రజలు ఇళ్ల నిర్మాణ దారులు చర్చించుకుంటున్నారు. చేసేది ఏమి లేక...నోరు మూసుకొని కొనాల్సిందేనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు కొంచెం సమీప ప్రాంతంలోడివిజన్ లేదా మండల పరిధిల్లో రిచ్ లు ప్రభుత్వము అధికారులు ఏర్పాటు చేస్తే.... రవాణా ఛార్జ్ లు తగ్గితే కొంత రేటు తగ్గు తుందని భవన నిర్మాణదారులు ప్రజలు కోరుకుంటున్నారు.





| S.No | Particulars | Quantity (MTs) | Price (₹ Per MT) | Total (₹) |
|---|---|---|---|---|
| 1. | Towards cost of sand | 20 | 0 | 0 |
| 2. | Cost of operations | 20 | 292.00 | 5,840.00 |
| 3. | Statutory levies | 20 | 88.00 | 1,760.00 |
| 4. | Transportation charges | | | 12,009.52 |
| | | | Total Taxable Value : | 19,609.52 |
| | | | CGST@2.5% : | 490.24 |
| | | | SGST@2.5% : | 490.24 |
| | | | Total Paid Amount : | ₹ 20,590.00 |

Payment Mode : Online
Amount in Words : Twenty Thousand Five Hundred and Ninety Rupees Only

Terms and conditions

# బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే చర్యలు తప్పవు

**తనకల్లు,సెప్టెంబర్ 29 (మనంన్యూస్):** మండల పరిధిలోని బాలసముద్రం పంచాయతీలోని శివాలయం దగ్గర మద్యం సేవిస్తున్న నలుగురు వ్యక్తులకు ఆదివారం మండల ఎస్సై గోపి కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఎస్సై మాట్లా డుతూ బహిరంగ ప్రదేశాలలో అంటే గుడుల దగ్గర,ప్రభుత్వ స్థలాల దగ్గర, ప్రభుత్వస్కూల్లోదగ్గర,మద్యంసేవించినట్లు తెలిస్తే ఎంతటి వారునైనా ఉపేక్షించ బోనని, అదేవిధంగా ఎవరైనా మద్యం ప్రియులకు ముఖ్య గమనిక గా ఏమ ంటే మద్యం సేవించే అలవాటు ఉన్నవారు నేరుగా ఇంటి వద్దకే తీసుకెళ్లి ఇత రులకు ప్రమాదం కలగకుండా తాగి పడుకోవచ్చని, అట్లా కాదు కూడదు అని ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించినట్లు నా దృష్టికి వస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించే పరిస్థితి ఉండదని ఈ సందర్భంగా తెలియజేశారు.



# యువత చూపు.. బీజేపీ వైపు

## సీపీఐ నుంచి బీజేపీలోకి యువకులు చేరిక



అనంతపురం, సెప్టెంబర్ 29 మనంన్యూస్ : భారత ప్రధాని నరేంద్ర మోదీ పరిపాలనకు ఆకర్షితులై పెద్ద ఎత్తున యువత బీజేపీలోకి చేరుతున్నారు.. ఈ క్రమంలోనే ఆదివారం నగరంలోని 10వ డివిజన్ పాతవూరు రాణినగర్‌కు చెందిన వద్దే శ్రీనాథ్‌తోపాటు దాదాపు 300 మంది యువకులు బీజేపీ జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు సమక్షంలో చేరారు. వద్దే శ్రీనాథ్ దాదాపు 10 ఏళ్లపాటు సీపీఐలో పని చేశారని, ఆ పార్టీకి రాజీనామా చేసి బీజేపీలోకి చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బీజేపీ యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు వంశీకృష్ణ, జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు, పార్లమెంట్ కన్వీనర్ లలిత్ కుమార్ హాజరయ్యారు. సీపీఐ నుంచి బీజేపీలోకి చేరిన వారందరికీ బీజేపీ పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. తొలుత యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు వంశీకృష్ణ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని యువత అంతా ఇప్పుడు బీజేపీ వైపు చూస్తున్నారన్నారు. దేశంలో నరేంద్రమోదీ పాలన ఒక్క అవినీతి కూడా లేకుండా ప్రభుత్వాన్ని నడపడం, అలాగే రాష్ట్రంలో కుటుంబ పాలన చూసి విసిగిపోయారని, ఒక్క యువతే కాదు అన్ని రంగాలకు చెందిన వ్యక్తులు పార్టీలో చేరుతున్నారన్నారు. ముఖ్యంగా ప్రతిపక్ష పార్టీ వైసీపీ, కమ్యూనిస్టు పార్టీలో



ఉన్నవారు పార్టీలో చేరడానికి అత్యంత ఆసక్తి చూపు తున్నారన్నారు. ఇంకా వైసీపీ పూర్తిగా ఖాళీ అయిపోయిందని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం చేజిక్కించుకుం టుందన్నారు. కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి అజేష్ యాదవ్, రాయలసీమ జోనల్ ఇంచార్జ్ తోట సూర్యప్రకాష్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజేష్, శింగనమల సభ్యత్వ నమోదు ఇన్‌ఛార్జ్ గంగా రాజేష్, జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శులు సాయినాథ్‌రెడ్డి, ఉపాధ్యక్షులు మనోహర్, కార్యదర్శి కుళ్ళాయయాదవ్, ఓబీసీ మోర్చా నాయకులు అశోక్, దిలీప్, గంగా ధర్, గౌతమ్, కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కాలవను కలిసిన పోతుల లక్ష్మీనరసింహులు



అనంతపురం, సెప్టెంబర్ 29 మనంన్యూస్ : రాష్ట్రంలో బీసీల బాంధవుడు చంద్రబాబు నాయుడు అని పొలిట్ బ్యూరో సభ్యులు, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు అన్నారు. ఆదివారం అనంతపురం నగరంలోని ఆయన స్వగృహంలో పద్మశాలి సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర మెంబర్‌గా ఎంపికకు సహకరించిన కాలవ శ్రీనివాసులుకు పోతుల లక్ష్మీనరసింహులు కృతజ్ఞతలు తెలిపారు. కష్టకాలంలో పని చేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేయడం జరుగుతుందన్నారు. పద్మశాలి కులస్థులకు నిత్యం అందుబాటులో ఉండి వారి సమస్యలకు ప్రభుత్వం నుండి పరిష్కారం చూపాలని సూచించారు. భవిష్యత్తులో కూడా తమ ఆశీస్సులు ఉండాలని కాలవను లక్ష్మీనరసింహులు కోరారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం ప్రతినిధులు జానపాటి సత్యనారాయణ, పోతుల మంజునాథ్, కురుబ సంఘం యువజన రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి కాశీ విశ్వనాథ్ తదితరులు కాలవ శ్రీనివాసులును సన్మానించారు.

## రాష్ట్ర విస్తృతస్థాయి సమావేశాలను జయప్రదం చేయండి : వీకే రామచంద్రన్



అనంతపురం, సెప్టెంబర్ 29 మనంన్యూస్ : విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కారం కోసం అక్టోబర్ 5 నుంచి 8 తేదీలలో అనంతపురంలో రాష్ట్ర విస్తృత స్థాయి సమావేశాలు జరుగుతున్నాయి. లెనిన్ శత జయంతికి విచ్చేసిన కేరళ రాష్ట్ర ప్రణాళిక సంఘం అధ్యక్షుడు వీకే రామచంద్రన్ ఎస్ఎఫ్ఐ విస్తృత సాయి పోస్టర్లు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కేరళ ప్రణాళిక సంఘం అధ్యక్షుడు వీకే రామచంద్రన్, మాజీ ఎమ్మెల్సీ గేయానంద్ మాట్లాడుతూ.. కేంద్రంలో 3సారి అధికారంలోకి వచ్చిన బీజేపీ విద్య వ్యాపారీకరణ ప్రైవేటీకరణ కాషాయం చేసే ప్రయత్నం జరుగుతుందన్నారు. అందులో భాగంగా దేశంలో నూతన జాతీయ విద్యా విధానం తీసుకుని రావడం వల్ల రాష్ట్రాల హక్కులు కాలరాస్తుందన్నారు. విద్య ఉమ్మడి జాబితా అయినప్పటికీ రాష్ట్ర ప్రమేయం లేకుండా చేస్తుందన్నారు. దీనిని కేరళ ప్రభుత్వం వ్యతిరేకిస్తుందని, మిగతా రాష్ట్రాలు కలిసి రావాలని, దేశంలో విద్య పేద, బడుగు, బలహీన వర్గాలు అందరికీ ప్రభుత్వ విద్య అందేవిధంగా కలిసి పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. అందులో ఎస్ఎఫ్ఐ ప్రయత్నంలో భాగంగా అక్టోబర్ 5,6,7,8 రాష్ట్రస్థాయి విస్తృతస్థాయి సమావేశాలలో కేంద్రంలో బీజేపీ విధానాలు వ్యతిరేకంగా పోరాటానికి ఎస్ఎఫ్ఐ శ్రీకారం చుడుతుందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో వైద్య, విద్య ప్రైవేటీకరణ చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్ఎంసీకి లేఖ రాయడం దౌర్భాగ్యమని, దీనిని ఎస్ఎఫ్ఐ ఖండిస్తున్నదన్నారు. అదేవిధంగా పీజీ విద్యార్థుల కోసం స్కాలర్షిప్ రద్దు చేయడంలో జీవో నెంబర్ 77 ప్రధాన పాత్ర పోషిస్తుందని, దీనిని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రంలో ఉన్న యూనివర్సిటీలో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులు భర్తీ చేసి యూనివర్సిటీలు అభివృద్ధి కోసం ప్రభుత్వం ముందడుగు వేయాలన్నారు. డిగ్రీ కళాశాల విద్యార్థులకు మేజర్, మైనర్ సబ్జెక్టులను రద్దు చేసి ఇంటెన్సివ్ విధానాన్ని ఉపసంహరించుకొని, డిగ్రీ కళాశాలల అభివృద్ధి కోసం ప్రభుత్వం ముందడుగు వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతురు పరమేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సిద్ధు, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శులు భీమేష్, శివ, వంశీ, ఎస్ఎఫ్ఐ అనంతపురం నగర నాయకులు గణేష్, సోము, సాయి, ఎస్కే యూనివర్సిటీ నాయకులు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## 1న మండలాల్లో చెకుముకి సంబరాలు

అనంతపురం, సెప్టెంబర్ 29 మనంన్యూస్ : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే మండల స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు అక్టోబర్ 1న నిర్వహిస్తున్నట్లు జేవీవీ నగర అధ్యక్షులు రామిరెడ్డి, చెకుముకి కన్వీనర్ రామకృష్ణలు తెలిపారు. నగరంలోని కెఎస్ఆర్ గర్ల్స్ హైస్కూల్లో జరుగు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఈవో వరలక్ష్మి హాజరవుతున్నారు. ఈనెల 25న నిర్వహించిన పాఠశాల స్థాయి చెకుముకి సంబరాలు నగరంలోని 40 స్కూళ్లలో జరిగాయని, ప్రస్తుతం జరుగుతున్న మండల స్థాయి చెకుముకు సంబరాల్లో ఆ స్కూలుకు సంబంధించిన విద్యార్థులే పాల్గొంటారని వారు తెలిపారు. విద్యార్థులు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# వైసీపీ నుంచి బీజేపీలోకి భూమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

అనంతపురం, సెప్టెంబర్ 29 మనంన్యూస్ : శింగనమల నియోజకవర్గం బుక్కరాయసముద్రం మండలం చెందిన వైసీపీ నాయకులు భూమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి బీజేపీలోకి చేరారు. బీజేపీ యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షు లు వంశీకృష్ణ, జిల్లా అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసులు సమక్షంలో శింగన మల నియోజకవర్గ సభ్యత్వ నమోదు ఇన్‌చార్జ్ గంగా రాజేశ్ ఆధ్వర్యంలో భూమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా భూమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డికి పార్టీ



కండువా వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. భారత ప్రధాని నరేంద్ర మోదీ పరిపాలనకు ఆకర్షితులై బీజేపీలోకి చేరుతున్నట్లు తెలిపారు. రాష్ట్రాభివృద్ధి బీజేపీతోనే సాధ్యమవుతుందని, గ్రామస్థాయి నుంచి బీజేపీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో అనంతపురం పార్లమెంట్ బీజేపీ కన్వీనర్ లలిత్ కుమార్, బీజేవైఎం రాయలసీమ జోనల్ ఇంచార్జీ తోట సూర్యప్రకాష్‌రెడ్డి, అనంతపురం జిల్లా బీజేవైఎం, బీజేపీ నాయకులు, పెద్ద ఎత్తున యువకులు పాల్గొన్నారు.

# డీఈఓను సస్పెండ్ చేసి అక్రమాలపై విచారణకు ఆదేశించాలి

## ఫోర్టో విజ్ఞప్తి



అనంతపురం, సెప్టెంబర్ 29 మనంన్యూస్ : అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారిణిని సస్పెండ్ చేసి, అక్రమాలపై విచారణకు ఆదేశించాలని ఫోరం ఆఫ్ రిజిస్టర్డ్ టీచర్ ఆర్గనైజేషన్స్ (ఫోర్టో) రాష్ట్ర చైర్మన్ కరణం హరికృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం నగరంలోని ఎన్జీవో కార్యాలయంలో జిల్లా ఫోర్టో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కరణం హరికృష్ణ మాట్లాడుతూ.. రాజ్యాంగం, సుప్రీంకోర్టు తీర్పులు, ప్రాథమిక హక్కులు అపహాస్యం చేస్తూ.. ఆర్టికల్ 19(1)(ఎ) ఉల్లంఘించి సస్పెండ్లు చేస్తూ.. ఉపాధ్యాయ లోకాన్ని విద్యాశాఖ అధికారిణి భయభ్రాంతులకు గురి చేసి, ఆ ముసుగులో కోకొల్లలుగా అక్రమాలు చేశారని ఆరోపించారు. అనేక అక్రమాలకు పాల్పడి.. ఆ నిందను కలెక్టర్‌పై నెట్టారని వివరించారు. నియంతంగా వ్యవహరించారని విశదీకరించారు. అనేక మంది ఉపాధ్యాయులను వేధించారని, ప్రజా సంఘాల నాయకులను అవహేళనగా మాట్లాడి మనోభావాలను కించపరిచారని వారు ఆవేదన చెందారు. డీసీఈబీలో రూ.31.80 లక్షల కుంభకోణం జరిగిందని ఆరోపణలు ఉన్నాయని, వాటిపై విచారణ జరిపి నిజాలు తేల్చాల్సి ఉందన్నారు. **"అయినవారికి ఆకుల్లో"** అనే చందంగా సమగ్ర శిక్ష ప్రాజెక్టులో 7 మంది సెక్టోరియల్ రీ ఫ్యాట్రియేషన్ చేయగా, ఇద్దరి ఉపాధ్యాయుల విషయంలో లక్షలాది రూపాయలు తీసుకుని అనుకూలమైన స్థానాలకు పోస్టింగ్ ఇచ్చారనే ఆరోపణలు ఉన్నాయని విశ్లేషించారు. రీ ప్యాట్రియేషన్ ఉపాధ్యాయులకు పాత స్థానం లేకుంటే ఆ మండలంలోని ప్లేస్‌కు పోస్టింగ్ ఇవ్వాల్సి ఉండగా, ఇద్దరు ఉపాధ్యాయులకు నిబంధనలకు విరుద్ధంగా అనంతపురం కూతవేట దూరంలో ఉన్న ప్లేసులు కేటాయించారన్నారు. **'అయ్యారే.. గుట్టుగా గూడు పుఠాణి !'** అనే విధంగా రూ.2 లక్షల పట్టు వస్త్రాలు తీసుకొని ప్రైవేటు చిటీలను నడిపి కుప్పటోపి పెట్టిన ఒక ఉపాధ్యాయునికి పరోక్ష సహకారం అందించారనే ఆరోపణపై నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. డీపీసీ హోదాలోనే సమగ్ర శిక్షలోని క్లర్కులను రీ ఫ్యాట్రియేషన్ చేయాల్సి ఉండగా, కలెక్టర్‌కు ఫైలు పెట్టి కలెక్టర్‌ను పక్కదోవ పట్టించారని తెలుపుతూ.. ఇందులో లక్షల రూపాయలు నొక్కేశారని ఆరోపణలు ఉన్నాయని చెప్పారు. ఓపెన్ స్కూల్ విషయంలో విద్యార్థుల నుండి నిర్ణీత ఫీజు కంటే అధిక మొత్తంలో వసూలు చేశారని విద్యార్థులు గగ్గోలు పెట్టారన్నారు. కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల అధినేతలకు కొమ్ము కాస్తూ.. జీవో నెంబర్ 1 అమలు చేయక పోయినా, అనుమతులు, రెన్యువల్ లు ఇచ్చారని మేధావులు, సమాజం చర్చించుకుంటోందని వివరించారు. 'ఉత్తమ గురువులు లేరయా' అనే చందంగా గురు పూజోత్సవం రోజున పాఠ్యాంశాలు బోధించే ఉత్తమ గురువులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు ఇవ్వాల్సి ఉండగా, సరికొత్త సాంప్రదాయానికి తెర లేపుతూ.. తన అనుచర గణం అయిన మండల పర్యవేక్షకులైన మండల విద్యాశాఖ అధికారులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందజేయడం తీవ్ర విమర్శలకు దారి తీసిందని, ఈ విషయం విచారణలో తేల్చాల్సి ఉందన్నారు. సమాజంలో విద్యాశాఖ ప్రతిష్ఠను దిగజార్చిన, అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారిణి అక్రమాలపై, వ్యవహార శైలిపై డీఈఓను సస్పెండ్ చేసి త్వరితగతిన విచారణ జరపాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో రాష్ట్ర ముఖ్య సలహాదారులు గాండ్లపర్తి శివానందరెడ్డి, జిల్లా ఫోర్టో నాయకులు ఆదిశేషయ్య, వేణుగోపాల్, నెట్టెం వెంకటేశులు, ఆది మూర్తి, అల్లా బకాష్, తులసీదాస్, పీవీ శివమూర్తి, వెంకటేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# పితృదేవతలు ఎవరు?

పితృ దేవతలు భూతప్రేతాలు ఒకరేనా? - ఏ విదంగా పూజించాలి దోష నివారణకు ఎలా ఆచరించాలి



**మడకశిర, సెప్టెంబర్ 29,మనంన్యూస్:** బ్రాహ్మణులు పితరులు అగ్నిష్వాత్తులని, క్షత్రియలకు బర్హిషదులని, వైశ్యులకు కావ్యలని,శూద్రులకు సుకాలినులని పిలవబడుతారని నంది పురాణంలో హేమాద్రి వివరించడం జరిగింది. తండ్రి, తాత, ముత్తాతలకు పితరులు ఆనే శబ్దం వాడటం వారి అధిష్టాన దేవతలైన వసు, రుద్ర ఆదిత్యులకు చెందుట మొరొకటి, ఆ రెండు అర్థల్లో ఈ పదం వాడ బడిందని తెలుస్తుంది.వీరిలో అనేక రకాలు అంగిరసులు,వైరూపులు, అథర్వణులు, బృగువులు, నవగ్వులు దశగ్యులుగా, రుగ్వేదంలో చెప్పబడింది. శతాతసృతి 12పిత్ర వర్గాలను వివరిస్తుంది. విష్ణు ధర్మోత్తరాన్ని బట్టి కొంతమంది మూర్తి కలిగి ఉంటారు. ఋషులనుండి పితృదేవతలు వారి నుండి మానవులు పుట్టినట్లు మనువు చెప్పినట్లు పెద్దలు చెబుతుంటారు.దేవతలు తూర్పుకు, పితృదేవతలు దక్షిణపు దిక్కుకు, మానవులు పశ్చిమ దిక్కుకు, రుద్రులు ఉత్తరపు దిక్కుకు చెందిన వారని తైత్తి రియసంహిత అంటుంది. దేవతలకు స్వాహా వషట్కారాలతో పిత్ర దేవతలకు స్వధానమస్కారాల తో పూజలు జరుగుతుంది. వీరెక్కడ ఉటారు? భూలోకంపైన, అంతరిక్షం ఆపైన పితృలోకం ఉంటుందని త్రైత్తిరియ బ్రాహ్మణం చెబుతుంది. విదూర్ధ్వలోకే పితారో వాసంతి చంద్రమండలం పైన పితృ గణలుఉంటారు. చంద్రలోకం జలమయమైంది. జలమ యమైన లోకమంటే పైన అగ్నిషావ్వత్తాది పితృ గణాలు ఉంటారని భాగవతం చెబుతుంది.ఇక అథర్వవేదంలో ఇలాఉంది. ఉదస్వతి దౌరవమా పేలుమతితి మధ్యమా తృతీయహ ప్రదౌయతి యస్వం పితర అసతే. ఆకాశం మొదటి కక్ష్యను అవమ అంటారు. ఆది జలమయమైంది. మధ్యమ కక్ష్యను పిలమతి అని పిలుస్తారు.అంటే పరమాణు రూపమైనది. తృతీయ కక్ష్యకు ప్రదౌయ అనిపేరు.అది ప్రకాశమయం. అందులో పితరులుఉంటారు. ఇక శ్రద్ధాలనుపెట్టి పితృ దేవతలను పూజించటంలో ప్రయోజనం ఏమిటి? యజ్ఞవలక్య స్మృతిపై విశ్వరూప వ్యాఖ్యను తిలకించండి పితృ దేవతలను తృప్తిపరచు అని శాశాస్త్రం చెప్పింది కనుక చేయటం ఒకటి.పితృ దేవతలు తృప్తినిపొంది కర్త సుఖాన్ని పొందితే శంకకే టావులేదు కదా!వశు రుద్ర ఆదిత్యులు ఇష్టం వచ్చిన రూపాన్ని ధరించగల సమర్థులు. అటువంటి వారు కర్తను, కర్తయొక్క తండ్రి, తాత, ముత్తాతలను సంతోషపెట్టవచ్చుకదా? అని నాస్తికులను ప్రశ్నించాడు.నారాయణ పండితుని శ్రద్ధకల్పలతలో ఇలా ఉంది. శ్రద్ధం ఎలా నిప్రయోజనమవుతుంది? అని ప్రశ్నించింది. శ్రద్ధాలు పెట్టమని చెప్పే పుస్తకాలు లేవంటావా?. శ్రద్ధం వల్ల పితరులు సంతోషపడరంటావా? లేక పెట్టటంలో ఫలం లేదంటావా? ఆనే ప్రశ్నలకు పెట్టమని చెప్ప శృతి స్మృతులు అనేకం ఉన్నాయి. తండ్రి మొదలైనవారికి అధిష్టాన దేవతలకు చెందుతున్నాయి కదా!ధీర్ఘ జీవనం మొదలైన ఫలాలు లభిస్తున్నాయికదా!అని సానదానాలు చెప్పాడు నారాయణ పండితుడు. వెంకయ్య, పుల్లయ్య అని పేర్లుశారీరాలకా?చైతన్యంతో కూడిన వ్యక్తులకా? చైతన్యంతో కూడిన శారీరాలనే అలా పిలుస్తున్నాం. అదేవిదంగా పితృ పితామహ, ప్రపితామహులతో కూడిన వసు రుద్రాదిత్యులని భావించాలి. కర్మకాండచే ఆ దేవతలు పొందితే తద్వారా పితరులు కూడాసంతోషపాడుతారు.ఒక గర్భిణీకి అన్నప్రసాదులిచ్చి ఆమెను తృప్తిపరిస్తే ఆమె తృప్తిపడటమే కాకుండా లోనున్న పిండానికి తృప్తిని కలిగించినట్లుఅవుతుంది. అలాగే పై దానినికూడ అన్వయించ వచ్చని అతడు వ్రాసాడు. బతికిఉన్న వానికి పెట్టిన లాభంకలదు గాని చనిపోయిన వానికి పెట్టడంలో అర్థముండా? ఇక చనిపోయిన వాడు అన్నం తింటాడా? ఎలా తిం టాడు? ఎలా





అతనికిచెందుతుంది. పునరజన్మను అంగీకరిస్తున్నాం కదా? చనిపోయిన వాడు ఏ రుపమెత్తి ఎలా తింటాడని అనేక సందే హాలు కలుగుతాయి. డిన్నంతటికి సంకల్పశక్తి, మంత్రశక్తి మొదలైనవాటి ప్రభావాన్ని గుర్తిస్తే సందేహాలకు తావులేదు.యధా గోషు ప్రనస్టాసు వతో విందతి మాతరామ్ తథా శ్రాద్దేషుదృష్టాంతో(దత్తాను) మంత్ర. పితృదేవతలు, భూతప్రేతాలు వేర్వేరు! ఈ లోకంలో మరణించిన వారు ప్రేతం అనబడ తారనిశాస్త్రాలు చెబుతున్నాయి. మనుషులు మరణి ంచిన తర్వాత చేసే కర్మలను, ప్రేతకర్మలు అన టానికి కారణం ఇదే. ఈ కర్మలన్నింటికి సంబం దించిన శాస్త్రీయ బాషఇదే. మరణించిన తర్వాత ప్రతి వ్యక్తి ప్రేతం అయితే ఆ ప్రేతం ఈ లోకంలోని తన కుటుంభికులకు కూడా దుఃఖం కలిగిస్తుందా? ఆనే ప్రశ్న ఇక్కడ తలెత్తుతుంది. దీనికి సమాధానం కూడా మన శాస్త్రంలోనేఉంది. కుటుంబంలో మరణించినవారు ఆ కుటుంబ సభ్యులకు పితృ దేవతలవుతారు.ప్రేతాలు అనకూడదు.ఈలోకంలో పాపకర్మలు చేసినవారు నీచయోచ నుల్లోకి వెళ్లి పురుషులైతే భూతప్రేచ పిసాచులుగా, స్త్రిలైతేప్రేతనిపిశాచిలుగా మారుతారు. పితృదేవ తలుప్రేతాలుకారు.వారు వేరుగాఉంటారు. పిత రులు ఈ లోకంలో తమ కుటుంబ సభ్యులతో మాత్రమే సంబంధం కలిగి ఉంటారు. అవ సరమై నప్పుడు ఈ లోకంలోని తమ కుటుంబ సభ్యులకు సహాయంకూడాచేస్తుంటారు.పితృదేవతలను ప్రసన్నం చేసుకునేందుకు దసరా, విజయ దశమి, మహర్నవమిపండుగల్లోపెద్దలను,మాతృ, పితృలను నిష్టతో, భక్తి శ్రద్దలతో ప్రత్యేక పూజలు నిర్వహించి నలుగురికి అన్న దాసోహంచేస్తే పితృ దేవతలను ప్రసన్నం చేసుకుని అన్ని విధాలుగా లబ్ది, లాభాలు పొందవచ్చని పెద్దల అపారనమ్మక విశ్వాసం.

**సమాచారసేకరణ:**

**కె. సిద్దేశ్ కుమార్ సీనియర్ జర్నలిస్టు**

# ఘనంగా మడకశిరలో గోవు గోష విను గోవిందా





**మడకశిర, సెప్టెంబర్ 29,మనం న్యూస్:** మడకశిర పట్టణంలోని శ్రీ పేటవెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం బిజెపి ఆధ్వర్యంలో "గోవు గోష విను గోవింద" కార్యక్రమాన్ని తెలుగుదేశం, జనసేన, బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపించి గోమాత ఆవుదూడలకు పచ్చని గడ్డి తినిపించి పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా బిజెపి సీనియర్ నాయకుడు, చిరు, పవన్ ల అభిమాన సంఘం అధ్యక్షుడు వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి దగ్గుబాటి పురంధేశ్వరి,కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి వారి పిలుపు మేరకు ప్రపంచవ్యాప్త హిందువులంతా కలియుగ ప్రత్యక్షదైవంగా ఆరాధించే శ్రీ వేంకటేశ్వర స్వామికి కలుషిత నైవేద్యం సమర్పించారని గత 15 రోజులుగా టీటీడీ అధికారులు, ప్రభుత్వ అధినేతలు ల్యాబ్ రిపోర్టుల ఆధారంగా చేస్తున్న పత్రిక ప్రకటనల చూసి యావత్ హిందూ సమాజం తీవ్ర మనోవేదనకు గురైతే మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం గోవు కూడా కలుషిత ఆహారం తిని కలుషిత పాలు ఇస్తుందని సభ్య సమాజం తల దించుకునేలా మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రపంచంలోనే ఆక్సిజన్ తీసుకొని ఆక్సిజన్ వదిలే జంతువు ఉందంటే ఆది ఒకేఒక్కటి గోమాత మాత్రమేనన్నారు.అలాంటిగోమాతనుఅవమానించడం ఎంతో బాధాకరమన్నారు. శ్రీవారి మహా ప్రసాదంగా భావించే తిరుమల లడ్డు తయారిలో జంతువుల కొవ్వుల అవశేషాలు కల్తీ చేయడం ద్వారా హిందువులను స్వామివారిని తీవ్రంగాఅవమానించారన్నారు.దింతోగోమాతఘోషిస్తోందన్నారు.ఈ కార్యక్రమంలోబిజెపికిసాన్సెల్నాయకుడుచంద్రశేఖర్, తెలుగుదేశం పార్టీ నాయకుడు మల్లికార్జున, జనసేన నాయకుడు వెంకటేష్, జస్వంత్,బిజెపి నాయకులు లంకెప్ప,ఎస్ఎన్ హనుమంతు, నరసింహప్ప, కమలాకర్, సత్యనారాయణ, పెన్నప్ప, నారాయణప్ప,విరుపాక్షి తదితరులు మహిళలు పాల్గొన్నారు.

# వైసిపి నాయకుడు బ్రహ్మానందారెడ్డి సతీమణి సరళమ్మ మృతి దురదృష్టకరం

- సిపిఎం నేత సీతారాం ఏచూరికి ఘన నివాళులు



**మడకశిర, సెప్టెంబర్ 29,మనంన్యూస్:** హిందూపురం వైసిపి నాయకుడు బ్రహ్మానందారెడ్డి సతీమణి సరళమ్మ మృతి దురదృష్టకరమని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి తెలిపారు.ఆదివారం మృతురాలి నివాసం చేరుకుని ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు, ఆమె పవిత్రఆత్మకుశాంతిప్రసాదించాలనిదేవుడిని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.అదేవిదంగా సిపిఎం సీనియర్ నేత సీతారాంఏచూరిఇటీవలేమృతి చెందిన విషయం తెల్సిందే.సిపిఎం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఏచూరి సంస్మరణ సభకు రఘువీరారెడ్డి హాజరై సీతారాం ఏచూరి చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఏచూరి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలోస్థానిక వైసిపి నాయకులు కొండూరు వేణుగోపాల్ రెడ్డి,కృపాకర్ రెడ్డి,మాజీఎమ్మెల్యేఅబ్దుల్ఘని,ఏఐసిసిసభ్యుడుకెటిశ్రీధర్, , వామపక్ష నాయకులు, కార్మికులు, యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వ పాలనలో కొత్త మద్యం దుకాణాలు ఏర్పాటుకు పీజులు ఖరారు

- అక్టోబర్ నుంచి మద్యం ప్రియులు ముందుకు అన్ని బ్రాండ్లు

**మడకశిర, సెప్టెంబర్ 29,మనంన్యూస్:** ఆంధ్రప్రదేశ్ లో ఎన్డిఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత గత వైసిపి పాలనలో నడుస్తున్న ప్రభుత్వ మద్యం దుకాణా లను రద్దు చేస్తూ కొత్త మద్యం పాలసీ అమలుకు ప్రభుత్వం అన్ని కసరత్తులు చేస్తున్న విషయం విదితమే. దీనిలో భాగంగానే నూతన మద్యం పాలసీ ప్రకటనకు సిద్దమైంది. అధికారికంగా నోటిఫికేషన్ జారికి సర్వం సిద్ధంచేసింది. నోటిఫికేషన్ విడుదల అనంతరం మద్యం షాపులు ఏర్పటుకుదరఖాస్తులను ఆహ్వానించు నుంది. దరఖాస్తు ఫీజులు రూ 2లక్షలు. జనాభాప్రతిపాదికనబ్రాందీషాపులుఏర్పాటుకునాలుగుకేటగిరిలుగా విభజించారు. 10వేలు జనాభా ఉన్న చోట రూ 50లక్షలు. 10వేలునుంచి 50వేలు ఉన్నచోటరూ55లక్షలు.50వేలనుంచి5లక్షలజనాభాఉన్నచోట రూ 65లక్షలు 5లక్షలకుపైఉన్నచోటరూ85లక్షలులైసెన్స్ఫీజుగానిర్ణయించారు. ఏది ఏమైనను అక్టోబర్ నుంచి మద్యం ప్రియుల ముంగిట అన్ని రకాల బ్రాండ్లు మద్యం అందుబాటులోకితీసు కొచ్చేందుకు ప్రభుత్వం సర్వం సిద్ధం చేయడం విశేషం.

# హేమావతి శ్రీ సిద్దేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



**అమరాపురం, సెప్టెంబర్ 29, మనంన్యూస్:** అమరాపురం మండలంలో ప్రసిద్ధి గాంచిన శైవలీ క్షేత్రమైన హేమావతి శ్రీ హెంజేరుసిద్దేశ్వర స్వామి వారికి ప్రత్యేక నిర్వహించినట్లు దేవాలయం ప్రధాన అర్చకులు, శివకుమార్, సిద్దలింగేశ్వర, మహేష్ స్వాములు తెలిపారు. ఉదయం పంచామృత అభిషేకం, రుద్రాభిషేకం, జరిపి స్వామివారిని ప్రత్యేక అలంకరణ చేసి, నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతి, తీర్థ ప్రసాదం వినియోగించారు. బాద్రపదమాసం ఆఖరి ఆదివారం కావడంతో స్వామి దర్శనం కోసం భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ ప్రాంత భక్తులే కాక ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్నాటక, తమిళనాడు తదితర ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

# ప్రతి కార్యకర్తకు టీడీపీ సభ్యత్వం తప్పనిసరి

- ప్రతి మనిషికి ఆధార్ కార్డులాగా - టీడీపీ కార్యకర్తకు సభ్యత్వ కార్డు కూడా ఒక గుర్తింపు కార్డు
- భవిష్యత్‌లో ఏ పదవి కావాలన్నా టీడీపీసభ్యత్వ కార్డు తప్పనిసరి - అభివృద్ధిలో నియోజకవర్గాన్ని ఆదర్శంగా నిలుపుదాం
- సభ్యత్వ నమోదులో పుట్టపర్తి నీ ఆంధ్రప్రదేశ్లో ఆదర్శ నియోజకవర్గంగా నిలుపుదాం - మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



**పుట్టపర్తి సెప్టెంబర్29 మనంన్యూస్ :** తెలుగుదేశం పార్టీ కార్యకర్తకు పార్టీ సభ్యత్వం తప్పనిసరిని పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి సాయి ఆరామంలో ఆదివారం నియోజకవర్గ టిడిపి సభ్యత్వం నమోదు కార్యక్రమం పై నిర్వహించిన అవగాహన సదస్సుకు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి మనిషికి ఆధార్ కార్డులా ఒక గుర్తింపు కార్డు అయిందో టిడిపి కార్యకర్తకు కూడా పార్టీ సభ్యత్వ కార్డు భవిష్యత్లో రక్షణ కార్డులా గుర్తింపు కార్డులా ఉపయోగపడుతుందన్నారు. పార్టీలో ఎలాంటి పదవి పొందాలన్నా పార్టీ సభ్యత్వం తప్పనిసరిగా ఉండాల న్నారు రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో టిడిపి సభ్యత్వం ఉన్న వారికే సర్పంచ్ ఎంపీటీసీ జడ్పిటిసి పదవినితోపాటు నామినేటెడ్ పోస్టుల్లో నియామకాలకు ఈ సభ్యత కార్డు తప్పనిసరిగా ఉంటేనే అలాంటి పదవులు దక్కుతాయని అన్నారు. రూ.100 ల టీడీపీ సభ్యత్వం ఉన్నవారికి రూ.2లక్షల ప్రమాద బీమా సౌకర్యం ఉంటుందని తెలిపారు. సభ్యత్వం ఉన్న టీడీపీ కార్యకర్త ఏదైనా ప్రమాద శావత్తు మృతి చెందితే ఆ కుటుంబంలో పెద్ద దిక్కులేకపోతే ఆ ఇంట్లో చదివే పిల్లలకు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఉచితంగా చదువుకొనే వెసులుబాటు కూడా సభ్యత్వం ఉన్నవారికి టీడీపీ కల్పిస్తోందన్నారు .టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తి చేసుకొని అనేక సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. సామాజిక పింఛన్లను 3000 నుంచి 4 వేలకు పెంచి ప్రతి నెల ఒకటో తారీకున వంద శాతం పంపిణీ కార్యక్రమం చేపట్టిందని అన్నారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తీసుకొచ్చిన ల్యాండ్ టైటిల్ యాక్ట్‌ను చంద్రబాబు ముఖ్యమంత్రి కాగానే పూర్తిగా రద్దు చేసారని తెలిపారు. అతి త్వరలో దీపావళికి మహిళలకు ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు అందించే కార్యక్రమాన్ని చేపడుతుం దన్నారు. అలాగే ఆర్టీసీ లో మహిళలకు ఉచితంగా రవాణా సౌకర్యం కల్పించే కార్యక్రమం చేపడు తుందన్నారు. టిడిపి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశలవారీగా ఈ కూటమి ప్రభుత్వం లో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు తప్ప కుండా అమలుచేసితీరుతారనీపేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో 195 చెరువులకు కృష్ణా జలాలు ఈ ఐదేళ్లలో తీసుకురావడమే లక్ష్యంగా పెట్టుకు న్నట్లు ఆయన తెలిపారు అదేవిధంగా 100 కోట్లతో ఆమడుగురు ఓడి చెరువు నల్లమాడ మండలాలకు సమగ్ర త్రాగునీటి పథకాన్ని తీసుకొచ్చి ప్రతి ఇంటికి సురక్షిత నీరు అందిస్తామన్నారు అదేవిధంగా పుట్టపర్తి లో 138 లక్షల కోట్లతో సమగ్ర త్రాగునీటి పథకాన్ని అమలు చేసి భవిష్యత్‌లో ప్రజలకు ఎలాంటి త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చేయాలన్నదే పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆశయం అన్నారు. నియోజకవర్గంలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పరిశ్రమలు సాగునీరు తీసుకురావడానికి ఎమ్మెల్యే బృహత్తర కార్యక్ర మాన్ని కూడా చేపట్టనున్నారని ఆయన తెలిపారు. విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు ముందు కొచ్చిన పుట్టపర్తి నియోజకవర్గం తెలుగు తమ్ముళ్ళను మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి అభినందించారు. విజయవాడ వరద బాధితులకు 10 లక్షలు విరాళం అందించిన ఆమడగూరు టిడిపి కన్వీనర్ తో పాటు ఆ మండల టిడిపి కుటుంబ సభ్యులను మాజీ మంత్రి ప్రశంసించి అభినందిం చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మండల కన్వీనర్లు విజయకుమార్ ,రామకృష్ణ శ్రీనివాసులు, మల్లి రెడ్డి, మైలే శంకర, జయచంద్ర,గోపాల్‌రెడ్డి,రాష్ట్ర పట్టణ ఆర్థిక మౌలిక వసతుల కల్పన కార్పొరేషన్ సభ్యులు కాలే నాయక్ ,టిడిపిసీనియర్‌నాయకులు,టిడిపిక్లస్టర్ ఇంచార్జి లు,యూనిట్ ఇన్ ఛార్జ్ లు,బూత్ కమిటీ ఇన్చార్జి లు,టీడీపీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# డిఎస్పీ ఆకస్మిక తనిఖీ



**సోమందేపల్లి టౌన్ సెప్టెంబర్ 29 మనంన్యూస్ :** మండల పోలీస్ స్టేషను పెనుకొండ డిఎస్పి వెంకటేశ్వరులు ఆదివారం మధ్యాహ్నం ఆకస్మికంగా సోమందేపల్లి తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై రమేష్ బాబుకు పలు సూచనలు చేయడం జరిగింది..స్టేషన్ ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడాలని సిబ్బంది బాగా పనిచేసి కేసులు త్వరిత గతిన పరిష్కరించాలని సూచించారు. మండలంలో సమస్యత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, రాత్రిపూట గస్తీ పెంచి నేరాలు అదుపుకు కృషి చేయాలని సూచించారు. స్టేషన్కు వచ్చేవారి పట్ల మానవత్వంతో వ్యవహరిస్తూ ఎప్పటికప్పుడు సమస్యలు పరిష్కరించాలని, ప్రత్యేక పరిస్థితుల్లో తప్ప పోలీస్ అంటే ప్రజలకు ఒక స్నేహితుడు అన్న భావన కలిగించాలని కోరారు. నేరాల నియంత్రణకు నిఘా వ్యవస్థను పటిష్టం చేసి 24గంటలపాటుప్రజలకుఅందుబాటులో ఉండాలని సూచించారు. ముఖ్యంగా మట్కాపేకాటగంజాయివంటివిషయాలలోఉక్కుపాదంమోపాలని సూచించారు.

# నేడు మడకశిరలో తెలుగుదేశం పార్టీ సర్వసభ్యుల సమావేశం

**మడకశిర, సెప్టెంబర్ 29,మనంన్యూస్:** నేడు మడకశిరలో నియోజకవర్గ స్థాయి పార్టీ సర్వసభ్యుల సమావేశం నిర్వహించనున్నారు. ఉదయం 10-30గంటలకు మడకశిర పట్టణంలోని హిందూపురం రోడ్డులోగల మార్కెట్ యర్డు ఆవరణంలో జరిగే సమావేశంనకు ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, పార్టీ ఇంచార్జి తిప్పేస్వామిలు హాజరు అవుతారని పార్టీ వర్గాలు తెలిపారు. తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలమేరకు నియోజకవర్గ స్థాయి పార్టీ సర్వ సభ్యుల సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెల్సింది.సమావేశానికి మడకశిర నియోజకవర్గంలోని పట్టణ, అన్ని మండలాల కన్వీనర్లు, ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్ ఇంచార్జిలు, రాష్ట్ర కమిటీ నాయకులు, ప్రస్తుత జడ్పీటీసీ, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ మున్సిపల్ చైర్మెన్ లు, మాజీ జడ్పీటీసీలు, మాజీ ఎంపీపీలు సర్పంచ్లు, ప్రస్తుత ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, యూనిట్ ఇన్చార్జ్లు, బూత్ ఇంచార్జ్లు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ అనుబంధ సంఘాల నాయ కులు,ఐటీడీపీనాయకులుతదితరులతోప్రత్యేక సమావేశాన్ని నిర్వహించనున్నారు.

# లడ్డు ప్రసాదంలో కల్తీలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని భారీ ర్యాలీ

- మాజీ ఎమ్మెల్యే కొట్రికె మధుసూదన్ గుప్తా




**గుంతకల్లు సెప్టెంబర్ 29 మనంన్యూస్ :** హిందువుగా పుట్టిన ప్రతి ఒక్కరు సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలని మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ గుప్తా పిలుపునిచ్చారు. గుంతకల్లు పట్టణంలోని బీరప్ప సర్కిల్ నుంచి మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ గుప్తా ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ చేపట్టిన దీక్షకు మద్దతుగా భారీ ర్యాలీ చేపట్టారు. హిందువా మేలుకో అంటూ జనసేన, బిజెపి, ఆర్ఎస్ఎస్, నాయకులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మధుసూదన్‌గుప్తామాట్లాడుతూహిందువులందరూ సంఘటితం కావాలన్నారు. ఇది ఏ ఒక్క మతాన్ని కులాన్ని విమర్శించడానికి చేస్తున్న ర్యాలీ కాదన్నారు. లడ్డు ప్రసాదంలో జరిగిన కల్తీపై నిగ్గు తేల్చాలని ప్రభుత్వాన్ని కోరారు. చేసిన తప్పులను ఒప్పుకుంటే క్షమిస్తారే కానీ....అన్యాయంగా తిరుమల దేవస్థానాన్ని దర్శించుకుంటామని ప్రకటించిన జగన్ అటు నుంచి అటే వెళ్ళిపోవడం జరిగిందన్నారు. హిందువుల మనో భావాలను దెబ్బతిస్తే ఎవరికైనా శిక్ష వేసే తీరాలని లేనిపక్షంలో ఇలాంటి ఘటనలు పునరావృత్తం అవుతాయన్నారు. హిందువులు తిరుపతి లడ్డు ప్రసాదాన్ని పవిత్రంగా పూజించిన అనంతరం ప్రసాదంగా అందరికీ అందజేస్తాం. అలాంటి ప్రసాదాన్ని అపవిత్రం చేసిన వారికి కఠిన శిక్ష విధించాలన్నారు. ఈ ర్యాలీలో కొట్రికె శ్రీహరి గుప్తా, బిజెపి నాయకులుమంజుల వెంకటేష్ ,జనసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎద్దుల కాటన్ దుకాణం ప్రారంభించిన సినీ నటుడు సుమన్...

లడ్డూలో కల్తీలకు పాల్పడే వారిని దోషులను కఠినంగా శిక్షించాలి - సినీ నటుడు సుమన్

**గుంతకల్లు సెప్టెంబర్ 29 మనం న్యూస్** : గుంతకల్లులో కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరుడి లడ్డు ప్రసాదం పై సినీ నటుడు సుమన్ హాట్ కామెంట్ చేశారు.లడ్డుప్రసాదంలో కల్తీలకు పాల్పడిన ఎవరినైనా వదలద్దని ప్రభుత్వానికి విన్నవించారు.ఆదివారం గుంతకల్లులో ఎద్దుల కాటన్ దుకాణం సినీ నటుడు సుమన్ ప్రారంభించారు. ఎద్దుల మహేశ్వర్ రెడ్డి ,ఎద్దుల సూర్య రెడ్డి అనంతపురం జిల్లాలో పలుచోట్ల పెద్దల కాటన్ దుకాణాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సినీ నటుడు సుమన్ విలేకరులతో మాట్లాడుతూ హిందువుల మనోభావాలు దెబ్బతినేలా లడ్డూలో కల్తీ చేయడం దారుణం నేరం, టెర్రరిస్టులు, ఫ్యాక్షనిస్టులు కూడా ఇంతటి దారుణాలకు పాల్పడరని సినీ నటుడు సుమన్ పేర్కొన్నారు. లడ్డు ప్రసాదాన్ని అత్యంత పవిత్రంగా భావించి ఎన్నోరుగ్మతలుమాపుతాయనినమ్మిప్రసాదంగాతీసుకుంటున్న భక్తుల మనోభా




వాలు దెబ్బతిన్నాయన్నారు. ఇంతటి ఘోరాలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలాన్నారు. ఇంకెవ్వరు ఇలాంటి అన్యాలకు పాల్పడకుండా తిరుమల తిరుపతిదేవస్థానంలో ట్రస్టు సభ్యులలో శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులనే నియామకం జరిగితే ఇలాంటి దారుణాలు జరుగవని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి గుంతకల్లు ఇంచార్జ్ హరిహర నాథ్ పెద్ద ,ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# ఏడుమంది పేకాట జూదరులు అరెస్ట్

- 7మోటార్ సైకిళ్ళు 6 సెల్ ఫోన్లు రూ 26,100నగదు స్వాధీనం
- అర్బన్ సీఐ రామారావు



**మడకశిర,సెప్టెంబర్ 29,మనంన్యూస్:** మడకశిర మండలం, జిల్లెడుకుంట గ్రామ సమీపంలో ఓ రేష్మ షెడ్డు వద్ద బయలు ప్రదేశంలో పేకాట జూదం ఆడుతున్నారన్న పక్క సమాచారం అందుకున్న అర్బన్ సీఐ ఎం రామారావు తన పోలీస్ సిబ్బంది, హెూం గార్డులు కలసి పేకాట జూద కేంద్రం పై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ రామారావు మాట్లాడుతూ ఆదివారం మండలంలోని జిల్లెడగుంట గ్రామ పొలిమేరలో పేకాట జూద కేంద్రంపై దాడులు నిర్వహించి 7మంది జూదరులతో పాటు, 7 ద్విచక్ర వాహనాలు 6మొబైల్ ఫోన్లుతో పాటు రూ 26,100 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. మడకశిర మండలంలో ఎక్కడైనా, ఎవరైనా మట్కా, పేకాట తదితర జూదం, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతుంటే వెంటనే పక్కా సమాచారంను పోలీసుల సమాచారం ఇవ్వలసిందిగా ఇవ్వాల్సిందిగా సీఐ రామారావు కోరారు.ఈ కార్యక్రమంలో పోలీసు కానిస్టేబుళ్ళు, హెూం గార్డులు పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరు పుట్టినిల్లయితే నాకు ధర్మవరం మెట్టినిల్లు

రాష్ట్ర మంత్రి సత్య కుమార్ యాదవ్



**ధర్మవరం సెప్టెంబర్ 29 మనంన్యూస్ :** పొద్దుటూరుతనకు పుట్టినిల్లయి తే ధర్మవరం మెట్టినిల్లని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.ఆదివారంపట్టణంలో ఇండియన్ మెడికల్ అసోషియేషన్ నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ మహిళలకు మెట్టినిల్లు ఎలాగో, ధర్మవరం తనకు అటువంటిదన్నారు.తాను ఎమ్మెల్యేగా గెలిచి మంత్రి అయ్యి నాలుగు నెలల అవుతున్నప్పటికీ తాను తన సొంత ఊరు అయిన పొద్దుటూరుకు వెళ్లలేదన్నారు. ఇన్నాళ్లకు తాను తన పుట్టింటికి వెళ్తున్నానని అన్నారు.

# అనారోగ్యంతో తెలుగుదేశం పార్టీ కార్యకర్త చల్ల రామప్ప మృతి



**ఆమడగూరు సెప్టెంబర్29 మనంన్యూస్ :** మండల పరిధి లోని ఎ కొత్తపల్లి బొబ్బిలికోట గ్రామ నివాసి చెల్ల రామప్ప వయసు 58 సంవత్సరాలు మృతునికి ఇద్దరు కుమారులు మృతుడుపార్టీ కోసం నిరంతరం కష్టపడి మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు అనారోగ్యంతో మృతి చెందాడు వివరాలకు వెళ్తే ఏ కొత్తపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు చెల్ల రామప్ప గత నెల క్రిందట మిద్ది పైన నుండి ఆ క స్మాత్తుగా క్రిందికి పడి ప్రమాద స్థితిలో పడ్డాడు అతన్ని వివిధ ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రిలో వైద్యం చేపించిన ఫలితం లభించలేదు ఆదివారంనాడు తమ సొంత గ్రామంలో మధ్యాహ్నం 1:00 సమయంలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు మృతునికి పలువురు టీడీపీ నాయకులు గ్రామ ప్రజలు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు మృతుని కుటుంబ సభ్యులకు పార్టీ తరపున తగు సహాయం అందించాలని గ్రామస్తులు కోరారు.

# నంద్యాల జిల్లా పార్లమెంటు అధ్యక్షుడిని కలిసిన చల్లా నాగరాజ



**గార్లదిన్నె సెప్టెంబర్ 29 మనంన్యూస్ :** నంద్యాల జిల్లా పార్లమెంటు అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్‌నీ టిడిపి సీనియర్ నాయకుడు చల్లా నాగరాజ్‌మర్యాద పూర్వ కంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు

# పిడుగుపాటు మృతులకు నివాళులు

- అంత్యక్రియలకు 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం
- మాజీ మంత్రి మాలగుండ్ల శంకరనారాయణ



**గోరంట్ల సెప్టెంబర్ 29 మనంన్యూస్ :** గోరంట్ల మండలం దిగువ గంగంపల్లి గ్రామంలో ఆదివారం ఉదయం పిడుగుపాటుకు గురై మృతి చెందిన భార్య భర్తలు దేవిబాయి, దాశరథినాయక్, మృతదేహాలకు మాజీ మంత్రి మాల గుండ్ల శంకరనారాయణ నివాళులు అర్పించి,మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి,అంత్యక్రియల కోసం 20వేల రూపాయలు ఆర్థిక సహాయం చేసారు.ఈ కార్యక్రమం లో మాలగుండ్ల శంకరనారాయణ అనుచరవర్గం వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కుండపోత వర్షం... వీధులన్నీ జలమయం



**గోరంట్ల సెప్టెంబర్ 29 మనంన్యూస్ :** గోరంట్ల చుట్టు ప్రక్కల ప్రాంతాలలో ఆదివారం తెల్లవారుజామున 6 గంటలకు ఏకధాటిగా కుండపోత వర్షం కురిసింది.ఈ వర్షానికి పట్టణంలోని వీధులన్నీ జలమయ మయ్యాయి. ఉరుములు,మెరుపులతోకూడినవర్షంకురవడంతోమండల పరిధిలో పిడుగు పాటుకు గంగంపల్లి తండాలో భార్యాభర్తలిద్దరూ రెండు పశువులు మృతి చెందాయి,ఒకవ్యక్తితీవ్ర గాయాలయ్యాయి. అదేవిధంగా గోరంట్ల పంచాయతీ సమీపంలో ఉన్న జగనన్న లే ఔట్ సమీపంలో ఓ ఇంటి వద్ద పిడుగు పాటుకు ఇంటిచుంచుగోడపాక్షికంగాదెబ్బ తినింది.పట్టణంలోని మసీద్‌సర్కిల్ ఏరియా, కొలిమిచింత మానువీది, రామశంకరయ్య కాలనీలోని వీదులు, బస్టాండ్ ఏరియా,జలమయ్యాయి.మసీద్‌సర్కిల్‌ఏరియాలోఇసక వంక పారుతుండడం తో ఉదయం వాహనదారులు, పాదాచారులు చాలా ఇబ్బందులు పడ్డారు.




# రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్

**సోమందేపల్లి టౌన్ సెప్టెంబర్ 29 మనంన్యూస్ :** మండల పరిధిలోని రౌడీషీటర్లకు పెనుగొండ సీఐ రాఘవన్ ఆదివారం సాయంత్రం స్థానిక పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ ఇచ్చారు. రౌడీ షీటర్లుగా ముద్ర పడిన మీరు ఇకపై ఎటువంటి నేరాలు చేయకూడదని అలా చేసిన ఇబ్బందులు ఎదుర్కొంటారని హెచ్చరించాడు. సమాజంలో ఉన్నత విలువలతో మెలగాలని, గతంలోని తమ పద్ధతులు మార్చుకొని జన జీవన స్రవంతిలో ఒకరిగా కలిసిపోవాలని కోరారు. సమాజానికి వ్యక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగనీయకుండా మసులుకోవాలన్నారు. పుట్టుకతోనే ఏ వ్యక్తి నేరస్థుడు కాదని, తమ జీవన విధానంలో అలవర్చుకున్న పద్ధతుల వల్ల నేరస్తుడిగా చిత్రీకరించబడతారని అన్నారు. ప్రస్తుత వాతావరణంలో రాజకీ యంగా చట్టపరంగా ఎన్నో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయని మీరు కూడా పద్ధతులు మార్చు కొని ప్రశాంత వాతావరణంలో జీవించేలా, మనుగడ సాగించేలా మార్పు చెందాలన్నారు. ఒక వ్యక్తి వల్ల కుటుంబ వ్యవస్థచెడిపోకూడదు అన్నదే తమ సిద్ధాంతమన్నారు. ఏది ఏమైనా ప్రశాంతతకు భంగం వాటిల్లకుండా మసులుకోవాలని సూచించారు. మీ ఒక్కరి ప్రవర్తన వల్ల మీ కుటుంబాలు ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయో ఒకసారి ఆలోచించి సమాజ శ్రేయస్సును పెంపొందించేలా పద్ధతులు మార్చుకుని అందరితోపాటు మనం అన్న నినాదానికి కట్టుబడి ఉండాలని మీకు ఫ్రెండ్లీ పోలీసు వ్యవస్థ సహకరిస్తుందని తెలిపారు.




# ప్రిన్సిపల్ విజయలక్ష్మిని సస్పెండ్ చేయాల్సిందే

ఎమ్మార్పీఎస్ సింగనమల ఇన్చార్జి రంగాపురం పుల్లప్ప డిమాండ్ - అవినీతి అక్రమాలు వెలుగులోకి తెచ్చిన ఎమ్మెల్యే శ్రావణికీ ధన్యవాదాలు



**బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 29, మనంన్యూస్ :** బుక్కరాయసముద్రం మండలకేంద్రంలోని కొర్ర పాడు గ్రామ సరిహద్దులో గల అంబేద్కర్ గురుకుల పాఠశాలలో 550 మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న అవినీతి ప్రిన్సిపల్ విజయలక్ష్మిని వెంటనే సస్పెండ్ సస్పెండ్ చేయాల్సిందేనని ఎమ్మార్పీఎస్ నాయకులు రంగాపురం పుల్లప్ప డిమాండ్ చేశారు. కాల పరిమితి అయిపోయిన ట్యాబ్లెట్లు, సిరప్‌లు , అదే మందులు, విద్యార్థులకు పంపిణీ చేయడంతో, ఆరోగ్య సమస్యలు, అధికమవుతున్నాయనీ ఇంతటి నిర్లక్ష్యంగా ఎక్స్పైర్ అయిపోయిన మందులు పంపిణీ చేసినటువంటి, స్టాఫ్ నర్సును కూడా సస్పెండ్ చేసి, దళిత పేద విద్యార్థుల ఆరోగ్యాలు కాపాడాలని జిల్లా కలెక్టర్ ని కోరుతున్నా మన్నారు. స్వయానా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ వచ్చి పరిశీలించి అవినీతి, అక్రమాలు వెలుగులోకి తీసుకుని రావడం నిజంగా హర్షించదగ్గ విషయం అన్నారు. అందుకు ఆమెకు ఎమ్మార్పీఎస్ తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు విజయలక్ష్మి ప్రిన్సిపాల్ ఎక్కడైతే విధులు నిర్వహిస్తారో ఆయా విద్యార్థులకు వచ్చే నిత్యవసర సరుకులు, గ్యాస్, రేషన్ బియ్యం, అమ్ముకోవడంలో ప్రిన్సిపల్ విజయలక్ష్మికి వెన్నతో పెట్టిన విద్య, అనిచెప్పడంలో ఎటువంటి సందేహం లేదు అని అయన అన్నారు. గతంలో ఉరవకొండ లో అంబేద్కర్ గురుకుల స్కూల్లో, విజయలక్ష్మి ప్రిన్సిపాల్ విధులు నిర్వహిస్తున్నప్పు రేషన్ బియ్యం అమ్ముతుండగా, రెడ్ హ్యాండెడ్ గా, చిక్కి సస్పెండ్ అయిన విషయం కూడా అందరికీ తెలిసిన విషయమేనన్నారు. ఉరవకొండ స్కూల్లో కూడా నాడు నేడు కు సంబంధించిన నిధులు స్వాహా చేసిన చరిత్ర కూడా ఈ ప్రిన్సిపాల్ కీ ఉందని మరోసారి ఉన్నతంగా జిల్లా కలెక్టర్ ఆరా తీసి అవినీతి ఆరోపణ ఎదుర్కొంటున్న ఆ ప్రిన్సిపల్ ను తక్షణం సస్పెండ్ చేయాలని ఆయన విజ్ఞప్తి చేస్తున్నారు.

# తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన రాష్ట్ర మంత్రి సవితమ్మ

- మృతి చెందిన వ్యక్తులకు ప్రభుత్వం తరపున ఎక్స్గ్రేషియా అందించడానికి సవితమ్మ నేడు రాక



**గోరంట్ల సెప్టెంబర్ 29 మనంన్యూస్ :** గోరంట్ల మండలం దిగువ గంగంపల్లిలో ఆదివారం పిడుగుపాటుకు భార్య, భర్త మృతి చెందడం పట్ల రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతి చెందిన వ్యక్తులకు ఒక్కొక్కరికి రూ4 లక్షలుతో పాటు మృతి చెందిన ఆవుల ఒక్కొక్క దానికి రూ 35వేలు చొప్పున ఎక్స్ గ్రేషియాను ప్రభుత్వం తరపున ఇప్పించి వారి కుటుంబాన్ని ఆదుకుంటామని తెలిపారు. వీరి కుమారుడు జగదీష్ నాయక్ పరిస్థితి విషమంగా ఉండడంతో పుట్టపర్తిలోని హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను పెనుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తీసుకొని రాగా రాష్ట్ర మంత్రి సవితమ్మ భర్త వెంకటేశ్వర రావు అక్కడికి వెళ్లి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్య పడకండి అండగా ఉంటామని అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం అందజేసారు. మృతి చెందిన వ్యక్తులకు ఒక్కొక్కరికి రూ4 లక్షలుతో పాటు మృతి చెందిన ఆవుల ఒక్కొక్క దానికి రూ 35వేలు చొప్పున ఎక్స్ గ్రేషియాను ప్రభుత్వం తరపున అందించడానికి నేడు ( సోమవారం ) మధ్యాహ్నం 02,గంటలకు రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ దిగువ గంగంపల్లి తాండాలో పిడుగు పడి చనిపోయిన దాశరథి నాయక్ కుటుంబాన్ని పరామర్శించడానికి మరియు ప్రభుత్వం ప్రకటించిన ఎగ్రేషియా అందజేయడానికి మంత్రి సవితమ్మ రానున్నట్లు పెనుకొండ మంత్రి కార్యాలయం నుండి ప్రకటన వెలువడింది.

# పిడుగుపాటుకు భార్యాభర్తలు ఇద్దరు...రెండు పాడి పశువులు మృతి



**గోరంట్ల సెప్టెంబర్ 29 మనంన్యూస్ :** గోరంట్ల మండలం గంగంపల్లి పంచాయతీ పరిది లోని దిగువ గంగంపల్లి తండాలో ఆదివారం తెల్లవారుజామునకురిసినవర్షానికి పిడుగుపాటుతో భార్యాభర్తలిద్దరూ, రెండు పాడి పశువులు మృత్యువాత పడ్డాయి.అదేవిధంగా మృతి చెందిన వారి కుమారునికి తీవ్ర గాయాలై విషమ పరిస్థితి ఉండటంతో హుటాహుటిన పుట్టపర్తి హాస్పిటల్ కు తీసుకెళ్లిన సంఘటన, ఒకే కుటుంబంలో ఇలాంటి

## ఒకరికి తీవ్ర గాయాలు..

సంఘటన యాదృచ్ఛికంగా జరగడంతో జిల్లా వ్యాప్తంగా పలువురు దిగ్ర్భాంతి వ్యక్తం చేశారు. స్థానిక తాండ ప్రజలు తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని గంగంపల్లి పంచాయతీ దిగువ గంగంపల్లి తండాలోని దశరథ్ నాయక్ (47)భార్య దేవి భాయ్(42) కుమారుడు జగదీష్ నాయక్,(27) వ్యవసాయం చేసుకుంటూ పాడి పశువులు పోషించుకుంటూ జీవనం కొనసాగిస్తు న్నారు. తండా సమీపంలో పశువుల కొట్టం వేసు కొన్నారు. ఇంటి వద్ద నుండి భార్యాభర్తలిద్దరూ కుమారుడు మూడు పశువులను కొట్టం వద్దకు తోలుకొని వెళ్లి కట్టి వేసే సమయంలో వర్షం కురుస్తున్న సమయంలో ఒక్కసారిగా పెద్ద శబ్దం వచ్చింది. ఆ శబ్దంలో పిడుగుపాటుకు భార్యా భర్తలిద్దరూ రెండు పాడి పశువులు అక్కడక్కడ మృత్యువాత పడ్డాయి,కుమారుడు జగదీష్ నాయక్ తీవ్రగాయాలు కాగా... ఇంకో పశువుకు స్వల్పంగా



గాయాలయ్యాయి. గాయాల పాలైన జగదీష్ నాయక్పరిస్థితివిషమంగా ఉండడంతో హుటా హుటిన పుట్టపర్తి ఆసుపత్రికి అంబులెన్స్ లో తీసుకెళ్లారు.భార్యాభర్తలిద్దరూ ప్రైవేట్ అంబు లెన్స్లోపెనుగొండప్రభుత్వ ఆసుపత్రికి పోస్టు మార్టం నిమిత్తం తీసుకెళ్లారు. జగదీష్ నాయక్ ఆరోగ్య పరిస్థితి ఇంకా తెలియ రాలేదు. ఈసంఘటన విషయాలు తెలుసుకున్న స్థానిక సిఐ శేఖర్ సిబ్బందితో వెళ్లి పిడుగుపాటుకు మృతి చెందిన బాధితుల సమాచారం సేకరించారు.

# గౌడనహళ్లిలో పిడుగుపాటుకు నెల కూలిన పచ్చని చెట్టు

## - తప్పిన ప్రమాదం ఊపిరి పీల్చుకున్న గ్రామస్తులు

**మడకశిర, సెప్టెంబర్ 29,మనంన్యూస్:** మడకశిర మండలం, పంచాయతీ కేంద్రమైన గౌడనహళ్లి గ్రామలో ఆదివారం తెల్లవారు జామున ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురవడంతో గ్రామానికి దూరంగా ఓ పచ్చని చెట్టు మధ్యకు పిడుగులు పడటంటో ఆ చెట్టు పూర్తిగా ధ్వంసమై నేలపడింది. అదృష్ట వసాత్ గ్రామానికి దూరంగా అదికూడా తెల్లవారుజాము కావడంటో ఎలాంటి ప్రమాదం మూగ జీవాదులు, ప్రాణనష్టం జరగక పోవడంతో గ్రామస్తులు ఊపిరి పీల్చుకున్నారు. ఏది ఏమైనను వర్షాలు పడుతున్న సమయంలో చెట్టు క్రింద నిల్చుండడం చాల ప్రమాదం.



# పేద కుటుంబానికి కొండంత సమస్య

## సవ్యంగా సాగుతున్న జీవనంలో రోడ్డు ప్రమాదం ఆ కుటుంబాన్ని చీకట్లో నెట్టింది



**బెళుగప్ప సెప్టెంబర్ 29 మనం న్యూస్ :** బెళుగప్ప మండలం నరసాపురం గ్రామం ఉన్న బోయ శ్రీనివాస్ ట్రాక్టర్ డ్రైవింగ్ చేస్తూ కళ్యాణ దుర్గం పట్టణం రాయదుర్గం బైపాస్లో ప్రభుత్వం మంజూరు చేసిన ఇంట్లో నివసిస్తున్నారు.అతనికి భార్య,ముగ్గురు ఆడ పిల్లలు. సంతోషంగా ఉన్న ఆ కుటుంబాన్ని రోడ్డు ప్రమాదం కొలుకోలేని దెబ్బతీసింది.ఒకప్పుడు గౌరవంగా బతికిన కుటుంబం నేడు చిన్నబోయింది. ఆ పిల్లలు తండ్రి దగ్గర అల్లారుముద్దుగా పెరిగారు, పిల్లలకు ఏ లోటు లేకుండా చూసుకున్న తండ్రి రోడ్డు ప్రమాదంతో జీవచ్ఛవంలా మంచానికే పరిమితం అయ్యాడు.మాతో ప్రేమతో ఉండే తండ్రి ఉన్నది ఉన్నట్లు మంచానికి పరిమితం అయితే ఆ పిల్లల మనోవేదన ఒకసారి అర్థం చేసుకోండి?ఒక పక్క మంచానికి పరిమితం అయినా భర్త ముగ్గురు ఆడపిల్లలు, భర్త వైద్యానికి దాదాపు 20 లక్షల అప్పుచేసి వైద్యం చేయించింది బ్రతుకుతాడు అనే ఆశతో...కానీ భర్త కోలుకోలేదు.ఇన్ని కష్టాలు నాకెందుకు ఇచ్చావు ? బ్రతకడం ఎలా రా దేవుడా? అని తల్లి వేదన.మొదటి పాప, రెండో పాప గోల్డెన్ బెల్స్ స్కూల్ నందు ఒకరు 7,మరొకరు5 చదువుతున్నారు.ఈ సంవత్సరం వాళ్ళ నాన్నను చూసి ఆ కుటుంబ పరిస్థితి అర్థం చేసుకుని ఇప్పటి వరకు ఒక్కరూపాయి ఫీజు కట్టలేకపోయినా ఎక్కువ ఒత్తిడి చేయలేదు కానీ స్కూల్లో ఫీజు విషయం వచ్చే పాటికి ఈ పిల్లలను కూడా టీచర్స్ ఫీజుల విషయం అడిగేవారు...మా ఫీజులపరిస్థితిఎలా అని చిన్నపిల్లల ఆలోచన...ఇక వచ్చే సంవత్సరం మా పరిస్థితి ఏమిటి అని ఇప్పటి నుంచే ఆ పసి హృదయాల అమాయకపు చూపులు. ఇక మూడో అమ్మాయి వయస్సు 3 సంవత్సరాలు.ఆ అమ్మాయికి 1సంవత్సరం వయస్సు ఉన్నట్లుగానేవాళ్ళ బంధువులకు దత్తత ఇచ్చేశాం... ఎందుకు అమ్మ అంటే "పెంచే స్థోమత లేదు సార్ అంటూ కన్నీటితో సమాధానం" చెప్పింది ఆ తల్లి.ఇప్పుడు నీ పరిస్థితి ఏమిటమ్మ అంటే?"నా భర్త బాగున్నంత వరకు నేను ఎటువంటి పనికి వెళ్ళలేదు పిల్లలను చూసుకుని ఉండేదాన్ని... ఇప్పుడు నా భర్త ను చూసుకోవాలి కదా సార్ ఎక్కడ పనికి కూడా వెళ్ళడం లేదు..."తినడానికి ఎలా అమ్మ అంటే మౌనంగా ఉంది ఆ తల్లి.20 లక్షలు ఎలా అప్పు తీర్చగలవు అమ్మ అంటే... "ప్రభుత్వం ఇచ్చిన ఇల్లు ఇదే సార్ దీనిని 15 లక్షల అప్పు కిందా ఇచ్చేశాం సార్" అంది. కొద్దిరోజులే ఈ ఇంట్లో ఉండి వారికి ఇచ్చేయాలి సార్ అంది.మాటలు రాలేదు...నిన్నటి రోజు బిర్యానీ రఘు ఈ విషయం చెప్పినప్పుడు బ్యాంక్ ఉద్యోగి లోకేష్,నేను ఆ ఇంటికి వెళ్ళినప్పుడు మేము అక్కడ చూసిన విషయాలు దిగ్భ్రాంతిని కలిగించాయి.ప్రతి 15 రోజులకు ఒకసారి హస్పిటల్లో డ్రస్సింగ్ చేయించాలి అంబులెన్స్ ఆ డ్రస్సింగ్కు దాదాపు 2000 నుంచి 5000 వరకు ప్రతినెలా ఖర్చు అవుతుంది... తినడానికి ఏమి లేదు... ఉండటానికి ఇల్లు లేదు... దాతలు ఎవరైనా ఉంటే క్రింద ఉన్న ఫోన్ ఫే నంబర్కు సహాయం చేసి మీ పెద్ద మనసుతో ఆ కుటుం బానికి అండగా ఉంటారని ఆశిస్తు న్నాము. ఎం రాఘవేంద్ర ఫోన్ పే నెంబర్ 9885634521



# ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే

## ఎమ్మెల్యే సురేంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన గోల్ల లక్ష్మి కుటుంబం



**కళ్యాణదుర్గం సెప్టెంబర్ 29 మనంన్యూస్ :** కళ్యాణదుర్గం పార్వతి నగర్ లోనివసిస్తున్నగోల్ల లక్ష్మి గృహిణి కళ్యాణదుర్గం శాసన సభ్యులు శ్రీ అమిలినేని సురేంద్ర బాబు కు కృతజ్ఞతలు తెలిపారు కొన్ని నెలల క్రితం భర్త గోపాల్ కుమారుడు తేజ ఇంటికి వస్తుండగా పార్వతి నగర్ అనంతపురం రోడ్డులో ఎదురుగా బొలోరో వాహనం ఢీ కొని భర్త గోపాల్ అక్కడిక్కడే మృతి చెందారు కుమారుడు తేజ కు తీవ్ర గాయలై చికిత్స కోసం ఇబ్బందిపడుతుంటే శాసన సభ్యులుఅమిలినేనిసురేంద్ర బాబు అప్పట్లో స్పందించి ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చేసారు కుమారుడు చికిత్స చేయించుకుని ఆరోగ్యంగా ఉండడంతోకుమారులతోకలిసినాలుగు రోజుల క్రితం ఎమ్మెల్యే సురేంద్రబాబు ని కలిసి కృతజ్ఞతలు తెలిపింది గోల్ల లక్ష్మి మీలాంటి ఎమ్మెల్యే సురేంద్రబాబు మా నియోజకవర్గం రావడం మా అదృష్టం అని ఆనందం వ్యక్తం చేసారు.

# శ్రీరామిరెడ్డి త్రాగునీటి కార్మికుల మెరుపు సమ్మె ప్రారంభం



**కళ్యాణదుర్గం సెప్టెంబర్ 29 మనంన్యూస్ :** కళ్యాణదుర్గంలో నేడు శ్రీరా మిరెడ్డి త్రాగునీటి కార్మికుల సమ్మెను ప్రారంభించారు గతంలో 13 రోజులు సమ్మెచేసినవిషయంతెలిసినదేఅప్పుడు జిల్లా కలెక్టర్ జీతాలు వేయిస్తాననిహామీ ఇచ్చడంతో సమ్మె విరమించారు అప్పటి నుండి నేటి వరకు పెండింగ్లో ఉన్న జీతాలు వేయకుండా ఒకనెల జీతాలను మాత్రమే కాంట్రాక్టర్ కొంత మందికి వేశాడుఅందులో కూడా 4500 రూపాయలు తగ్గించి వేశాడని నేడు ఉదయం 10గంటలకుకార్మికులుమెరపు సమ్మెకు దిగడంతో త్రాగునీరు బంద్ అయినది

# పార్టీ శ్రేణులకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపిన తలారి రంగయ్య



**కళ్యాణదుర్గం సెప్టెంబర్ 29 మనంన్యూస్:** కళ్యాణదుర్గం నియోజకవర్గ కేంద్రంలో వైఎస్ఆర్ సీపీ నిర్వహించిన ప్రక్షాళన పూజ కార్యక్రమానికిరాష్ట్రంలోని నియోజకవర్గలలో అన్నిటికన్న అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేసిన పార్టీ శ్రేణులకు పేరు పేరున హృదయ పూర్వక ధన్యవాదాలు డా తలారి రంగయ్య అనంతపురం మాజీ పార్లమెంట్ సభ్యులు కళ్యాణదుర్గం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త



# శిక్షణ పొందిన జాగిలంతో రైళ్లలో విస్తృత తనిఖీలు

## డ్రగ్స్ నియంత్రణయే లక్ష్యం

**అనంతపురం సెప్టెంబర్ 29 మనంన్యూస్ ప్రతినిధి :** నార్కోటిక్స్ పసిగట్టడంలో శిక్షణ పొందిన జాగిలంతో పోలీసులు రైళ్లలో విస్తృత తనిఖీలు చేపట్టారు.జిల్లా ఎస్పీ ఆదేశాలతో అనుమానాస్పదుల లగేజీలను క్షుణ్ణంగా తనిఖీలు చేస్తున్నారు. ముఖ్యంగా డ్రగ్స్ నియంత్రణే లక్ష్యంగా అనం తపురంలో పోలీసులు రైళ్లలో తనిఖీలు చేపట్టారు. నార్కోటిక్స్ పసిగట్టడంలో సుశిక్షణ పొందిన షైనీ జాగిలం ద్వారా జిల్లా కేంద్రం గుండా వెళ్లే రైళ్లలో స్థానిక త్రీటౌన్ పోలీసులు ఆదివారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు ఎస్సై గోపాలుడు ఆధ్వర్యంలో త్రీటౌన్ పోలీసు సిబ్బంది, బాంబు డిస్పోజబుల్ బృందం, జీఆర్పీ పోలీసులు సంయుక్తంగా ఒడిస్సాలోని భువనేశ్వర్ నుండీ బెంగుళూరుకు అనంతపురం మీదుగా వెళ్లే ప్రశాంతి ఎక్స్ ప్రెస్ రైలులో క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. సాధా రణప్రయాణీకులకుఅసౌకర్యం కల్గకుండా ఈ తనిఖీలు కొనసాగాయి.గంజాయి,అక్రమమద్యం రవాణా జరుగకుండా లోతుగా తనిఖీలు చేశారు. అనుమానా స్పదప్రయాణికుల లగేజీలను షైనీ జాగిలం ద్వారా తనిఖీ చేశారు.